## క్లుప్తంగా

### రుద్రాభిషేకం



108 శివలింగాలకు రుద్రాభిషేకం చేస్తున్న అర్చకులు

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి గేటు సమీపంలోని ఓం సదనం ఆశ్రమంలో 108 శివలింగాలకు ఆదివారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేశారు. అంపోలు ఉమామహేశ్వరశర్మ, కిరణ్‌కుమార్‌శర్మ, జగన్నాథశర్మల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. సమీప గ్రామాలకు చెందిన పలువురు భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

### నేడు నూకాలమ్మ తీర్థం

జామి: మండలంలోని లొట్లపల్లి గ్రామంలో నూకాలమ్మ తీర్థం సోమవారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. అలమండ,లొట్లపల్లి గ్రామాల ప్రజలు ఈ తీర్థం నిర్వహిస్తారు. తీర్థం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**బలరాంపురంలో...**

బలరాంపురంలో నుడు గంగమ్మ తల్లి పండగను యాదవ కుటుంబ సభ్యులు సోమవారం నిర్వహించనున్నారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక పూజలు చేయనున్నామని గ్రామానికి చెందిన యాదవులు తెలిపారు.

### జగ్గాపురం వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

గంట్యాడ: మండలంలోని నీలావతి సచివాలయం పరిధిలోని జగ్గాపురం గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు ఆదివారం రాజీనామా చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులుగా ఉన్న తమకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లగా అవకాశం కల్పించారన్నారు. అందుకు కృతజ్ఞతగా తాము మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. రాజీనామా చేసిన వారిలో కొల్లి సత్తిబాబు, సుంకరి హరి, బొత్స శాంతిస్వరూప్, లెంక కళావతి, పి.రామయ్యమ్మ, కె. సాయిచంద్రిక, బొత్స తిరుమల ఉన్నారు.

### ఓటే వజ్రాయుధం



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నెల్లిమర్ల రూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ధర్మరాజు, నగర పంచాయతీ కమిషనర్ బాలాజీ ప్రసాద్ సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ధామస్‌పేట ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో వాకర్లకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో శత శాతం ఓటింగ్ నమోదయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అన్ని సౌకర్యాలను కల్పించిందన్నారు. ఓటు వజ్రాయుధమని, అందరూ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన వారు ఈ నెల 15లోగా ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ మూర్తి, నోడల్ అధికారి సూర్యకాంతం, తదితరులు పాల్గొన్నారు.

### ముస్లింలతో తరతరాల అనుబంధం



ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శుభాకాంక్షలు తెలిపారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ముస్లిం సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ, ముస్లింల మధ్య తరతరాల అనుబంధం, స్నేహ భావం ఉన్నాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో తనను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ రంజాన్ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు నింపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ప్రార్థనల అనంతరం ముస్లింలకు విందును వడ్డించారు. అనంతరం ముస్లింలు కోలగట్లను సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోలగట్ల తమన్న శెట్టి, శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ నారాయణస్వామి, ధనలక్ష్మి, పట్నాన పైడిరాజు, రహీం, హరీష్, మాలిక్, సులేమాన్, మున్వర్ పాల్గొన్నారు.

# అభిమానం, బాధ్యత చూపాల్సిన సమయమిది

- వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మంత్రి బొత్స దిశానిర్దేశం



మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ, వేదికపై ఎమ్మెల్యే కడుబండి తదితరులు



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు

శృంగవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై మీకున్న అభిమానం, పార్టీ విజయం కోసం బాధ్యత తీసుకోవాల్సిన సమయం వచ్చిందని మంత్రి బొత్స సత్యనారాయణ వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక శిరికి రిసార్ట్స్‌లో ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్ అధ్యక్షతన మండల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. అతిథిగా హాజరైన మంత్రి బొత్స మాట్లాడుతూ ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావు, విశాఖపట్నం ఎంపీగా తన భార్య ఝాన్సీలక్ష్మిని గెలిపించేందుకు అంతా కలిసి పనిచేయాలన్నారు. గతంలో మనం పొరుగు రాష్ట్రాలు వెళ్లి అక్కడ ప్రభుత్వ పథకాలు చూసి వస్తే, ఇప్పుడు పొరుగు ప్రభుత్వాలు మన రాష్ట్రం వచ్చి చూసి వెళ్తున్నాయన్నారు. ఏనాడూ చూడని సంక్షేమం ఇప్పుడు చూస్తున్నాం, మనకి పదవులు, గౌరవం దక్కాయన్నారు. ఎస్.కోటలో సీఎం జగన్ వల్ల పదవులు, అధికారం పొందినోళ్లు నేడు పచ్చ కండువాలు కప్పుకున్నారని, వాళ్లు పోతే వాళ్లని తలదన్నే వాళ్లు వస్తారన్నారని, భయం లేదని, వాళ్లు పెద్ద పుడింగులేం కాదన్నారు. వాళ్లు ఏవో భ్రమల్లో ఉన్నారని, పార్టీ మారడం తప్పుకాదని, పార్టీ ఇచ్చిన పదవులు అడ్డం పెట్టుకుని ప్రజల్ని మోసం చేయడం సరికాదన్నారు. దమ్ముంటే బి–ఫారంతో వచ్చిన సీఎం ఇచ్చిన పదవులకు రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అంత దమ్మున్నోళ్లు అయితే ముసుగులు వేసుకుని తిరగడం, రహస్య సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. ఇక్కడ రాజీలు, లాలూచీలు లేవని, దమ్మున్న కొత్త నాయకులను పార్టీ తయారు చేసుకుంటుదన్నారు. ఈగెంతులు, ఎత్తులు 40 రోజులేనని, తర్వాత మళ్లీ జగన్ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఎక్కడ సర్పంచ్‌లు పచ్చ కండువాలు కప్పుకున్నారో ఆయా పంచాయతీల్లో కార్యకర్తలు మరింత కసిగా పనిచేయాలన్నారు. తాను, ఝాన్సీ, ఎమ్మెల్యే శ్రీనివాసరావు అన్ని వేళలా మీకు అందుబాటులో ఉంటామన్నారు.

**చేసిన మేలును గుర్తు చేస్తే చాలు**

ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి పథకాల రూపంలో మేలు చేసిందని, ఈ విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. మంత్రి బొత్స కుటుంబం ఈ నియోజ కవర్గానికి ఎంతో సేవ చేసిందని, వారి రుణం తీర్చుకునే తరుణం ఇదని, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఎస్.కోట ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచామని, ధారపర్తికి రోడ్డు వేశామని, గ్రామాల్లో సచివాలయాలు, వెల్‌నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, భవనాలు నిర్మించామని, పాఠశాలల రూపురేఖలు మార్చామని చెప్పారు. టీడీపీ నేతలకు ఇవేవీ కనిపించడం లేదా, గతంలో ఇక్కడ టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా చేసిన ఆవిడ ఏంచేసిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ డా.సురేష్‌బాబు మాట్లాడుతూ అన్ని వర్గాలకూ సీఎం జగన్ మేలు చేశారని, పేద పిల్లల చదువుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హైమావతి, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు మాట్లాడుతూ పార్టీ క్యాడర్ అంతా ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించి, ప్రజల ఆశీర్వాదం కోరాలని సూచించారు. జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, జెడ్పీటీసీ వరలక్ష్మి, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, వేపాడ జెడ్పీటీసీ ఎస్.అప్పలనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్‌రహ్మాన్, నాయకులు డాక్టర్ పి.వరలక్ష్మి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, గృహసారథులు, బూత్ కన్వినర్లు, వార్డు మెంబర్లు, నాయకులు పాల్గొన్నారు.

# జగన్ పాలన దేశానికే ఆదర్శం

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య



ప్రచార సభలో మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి, అవినీతి రహిత పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింద ని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని ఆర్.రామచంద్రాపురంలో ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం జగన్ అమలు చేశారన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధికి నవరత్నాల పథకాలు ఎంతో దోహదపడ్డాయని చెప్పారు. సీఎం జగన్ నెలకొల్పిన సచివా లయ వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని, విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. టీడీపీ నాయకుల దుష్ప్రచారాన్ని, మాయమాటలను నమ్మవద్దని సూచించారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరగాలంటే సీఎం జగన్‌తోనే సాధ్యమని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే జగన్‌ను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. మే 13న నిర్వహించనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

**వైఎస్సార్‌సీపీలో 80 కుటుంబాలు చేరిక**

ఆర్.రామచంద్రాపురంలో టీడీపీ నాయకులు పప్పల పార్వతి,శివుడు దంపతులతో పాటు 80 కుటుంబాలు ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి ఎంపీ, ఎమ్మెల్యే సూచించారు. సర్పంచ్ బేత శ్రీదేవి, ఎంపీటీసీ బాలి జయమ్మ, నాయకులు బేత రవి,బాలి తిరుపతి,పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

# ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది

- అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



శ్రీరాంపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు,నాయకులు



ఎమ్మెల్యేకి హారతులు పడుతున్న శ్రీరాంపురం మహిళలు

లక్కవరపుకోట: వివక్ష లేకుండా అర్హులకు పథకాలు అందించి, నియోజకవర్గాన్ని సమూలంగా అభివృద్ధి చేశామని, ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఇంటింట ప్రచారం చేసి వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను కోరా రు. అనంతరం నిర్వహించిన ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పదవులు చేపట్టిన ప్రజాప్రతినిధులకు గౌరవం దక్కిందన్నారు. కాలర్ ఎగరేసి చేసిన అభివృద్ధి పనులను చూపించుకునే అవకాశం వచ్చిందన్నారు.ఏ గ్రామానికి వెళ్లినా గ్రామ సచివాలయ భవనం, వెల్‌నెస్ కేంద్రాలు, రైతు భరోసా కేంద్రాలు,కమ్యూనిటీ భవనాలు, నాడు–నేడులో భాగంగా రూపురేఖలు మారిన పాఠశాలలు దర్శనమిస్తున్నాయన్నారు. గత టీడీపీ పాలనలో అప్పటి పాలకులు ఇచ్చిన హామీలను సైతం మన ప్రభుత్వంలో నెరవేర్చామన్నారు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ దొడ్డు రాంబాబు, నాయకులు బోకం అప్పారావు, గుల్లిపల్లి సీతారాం, వానపల్లి చెల్లయ్య, వనుం రమణ, కోళ్ల కృష్ణ, గురి వెంకటరమణ, ఆవాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం

- ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన



గజపతినగరం: కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



బొండపల్లి: మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన

గజపతినగరం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని, గతంలో కంటే మెజార్టీ పెంచడంపైనే దృష్టిసారించాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గజపతినగరం, దత్తిరాజేరు మండలాల పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆదివారం వారు సమావేశమయ్యారు. ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీ నాయకులు బూ టకపు హామీలను, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించాలని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి విజయనగరం ఎంపీగా తనను, గజపతినగరం ఎమ్మెల్యేగా అప్పలనరసయ్య ను గెలిపించాలని ఎంపీ బెల్లాన కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రభూజీరాజు, పార్టీ దత్తిరాజేరు, గజపతినగరం మండ లాల అధ్యక్షులు ఆర్.కృష్ణమూర్తి, బూడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**కలిసికట్టుగా పనిచేయాలి**

బొండపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త, నాయకుడు పని చేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎంపీపీగా పనిచేసి కొన్నేళ్లుగా ఏ పార్టీలోకి వెళ్లకుండా తటస్థంగా ఉన్న బిల్లలవలస గ్రామానికి చెందిన లెంక వెంకట సత్యనారాయణను ఆయన స్వగృహంలో ఎంపీ, ఎమ్మెల్యే ఆదివారం కలిశారు. ఎన్నికల్లో తమకు మద్దతివ్వాలని ఆయన్ని కోరారు. అనంతరం గ్రామంలో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులను సమానంగా చేపట్టిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతీ ఇంటికి మేలు చేసిందని, ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఎంపీపీ చల్లా చలంనాయుడు, జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పార్టీ రాష్ట్ర నాయకులు బి.వి.ప్రభూజీరాజు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టి ముక్కల శివరామచంద్రవర్మ, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా...



దత్తిరాజేరు: దాసుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు గురునాయుడు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో జోరుగా ప్రచారం సాగిస్తున్నారు. మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలుగా బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావును, విజయనగరం, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. దత్తిరాజేరు మండలంలోని సరాయవలస, దాసుపేట గ్రామాల్లో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు గురునాయుడు, ఎల్.కోట మండలంలోని గేదెలవానిపాలెం,వేచలపువానిపాలెం గ్రామాల్లో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు,వైస్ ఎంపీపీ ఎం.శ్రీనురాజు ,తలారిలో పార్టీ ఎల్.కోట మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, కల్లెంపూడిలో జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి ప్రచారం చేశారు. వేపాడ మండలంలోని శింగరాయి, ఆతవ గ్రామాల్లో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇంటింట ప్రచారం నిర్వహించారు. దత్తిరాజేరు మండలం లింగాలవలసలో యువకులతో పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు దత్తి చిరంజీవి సమావేశమయ్యారు.

– దత్తిరాజేరు/ లక్కవరపుకోట/వేపాడ



వేపాడ: శింగరాయిలో ఇంటింట ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, తదితరులు



లక్కవరపుకోట: గేదెలవానిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ శ్రీనురాజు



లక్కవరపుకోట: కల్లెంపూడిలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి



దత్తిరాజేరు: లింగాలవలసలో యువకులతో సమావేశమైన వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు చిరంజీవి

### స్మైల్ కాంటెస్ట్ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న రామకృష్ణ, విజయలక్ష్మి తదితరులు

శృంగవరపుకోట: విశాఖకు చెందిన వి.డెంటల్ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్మైల్ కాంటెస్ట్ లో పట్టణానికి చెందిన న్యాయవాది బి.రామకృష్ణ, సిమ్ వ్యవస్థాపకురాలు, వై.విజయలక్ష్మి, చిన్నారులు బి.హృషికేష్, బి.లాస్య ఎంపికయ్యారు. మొత్తం 1,439 ఎంట్రీలు రాగా వివిధ విభాగాల్లో ఎంపికైన వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం విశేషం. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నిర్మలమైన మనస్సుతో నవ్వే నవ్వు అన్ని రకాల రుగ్మతలు, జబ్బులను నయం చేసే దివ్య ఔషధంలా పని చేస్తుందన్నారు. శనివారం రాత్రి విశాఖలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన వేడుకల్లో జాతీయ హింది పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఏయూ రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్, జి.శ్రీనుబాబు, డాక్టర్ జాన్, డాక్టర్ అనిత, డాక్టర్ కె.ఎం.కె.రమేష్, పాడుతా తీయగా విజేత ధీరజ్, మైరా మీడియా ప్రతినిధి ఉదయ్ తదితరుల సమక్షంలో విజేతలకు జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సన్మానించారు.

### రామతీర్థంలో వైభవంగా మాసశివరాత్రి పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామివారి దేవస్థాన క్షేత్ర పాలకులైన ఉమా సదాశివాలయంలో మాసశివరాత్రి పూజలు ఆదివారం వైభవంగా జరిగాయి. శివుడికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, వివిధ రకాల ఫల రసాలతో విశేష అభిషేకాలు జరిపించారు. అనంతరం స్వామి సన్నిధిలో ప్రత్యేక హోమాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆహార నియమాలతో ఆరోగ్యం పదిలం



కొత్తవలస: ర్యాలీ నిర్వహిస్తున్న వియ్యంపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది



గజపతినగరం: అవగాహన కల్పిస్తున్న గజపతినగరం ఏరియా ఆస్పత్రి సిబ్బంది

కొత్తవలస: ఆహార నియమాలు పాటించడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి గోపాల కృష్ణ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో భాగంగా వియ్యంపేటలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసంద ర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆహార నియమాలు పాటించకపోవడం, పనిఒత్తిడి కారణంగా ప్రజలు అసంక్రమణ వ్యాధులకు గురౌతు న్నారని అన్నారు. జీవనశైలిని మార్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని చెప్పారు. తగినంత నీరు, సమతుల ఆహారం, సరైన నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి చేయాలని సూచించారు. పీహెచ్‌సీ సిబ్బంది జగదాంబ, పద్మా వ తి,ఈశ్వర రావు,సత్యారావు తదితరులు పాల్గొన్నారు

**ఆరోగ్యమే మహాభాగ్యం**

గజపతినగరం: ఆరోగ్యమే మహాభాగ్యమని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సిబ్బంది అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఏరియా ఆస్పత్రిలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం, మన చేతుల్లోనే ఉందన్నారు. ఆరోగ్య సూత్రాలు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# ఎన్నికల కోడ్‌పై అవగాహన



బొండపల్లి మండలం చామలవలసలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ ప్రభాకరరావు

గజపతినగరం/బొండపల్లి: ఎన్నికల నిబంధనలపై గజపతినగరం మండల కేంద్రంలోని పురిటిపెంట మండల వారి కాలనీలో, బొండపల్లి మండలంలోని చామలవలస గ్రామంలో ప్రజలకు గజపతినగరం సీఐ ఎస్.వి.ప్రభాకరరావు ఆదివారం అవగాహన కల్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అంతా సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గొడవలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని జీవితాలను నాశనం చేసుకోవద్దని చెప్పారు. పోలీసుల అనుమతులు లేకుండా గ్రామాల్లో రాజకీయ పార్టీల ర్యాలీలు, ప్రదర్శనలు చేయకూడదని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్‌ఐలు యు.మహేష్, కె.లక్ష్మణరావు, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.